## పాఠము - 57

# కష్టనష్టాలు సంభవించినప్పుడు 'ఒకవేళ ఇలా జరిగి ఉంటే' అని పలుకుట

ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఈ విధముగా ఉపదేశించెను:

يَقُولُونَ لَوْ كَانَ لَنَا مِنَ الْأَمْرِ شَيْءٌ مَّا قُتِلْنَا هَاهُنَا

"...........అల్లాహ్ మార్గములో వెళ్ళిన వారి గురించి) ఒకవేళ వీరు మా మాటలు విని ఉంటే చంపబడేవారు కాదని పలుకుచున్నారు." **(3:154)**

హజరత్ అబూహురైరా(రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించారు: హజరత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా సంబోధించారు:

నీకు లాభదాయకమైన దానినే కాంక్షించు. ఒక్క అల్లాహ్ శరణము మాత్రమే కోరుకో, చేతకానివాడి వలె కూలబడకు, నీకు కష్టనష్టములు వాటిల్లితే "ఒకవేళ నేను ఇలా చేసి ఉంటే ఇలా జరిగి ఉండేది" అని పలకకు, "ఇది అల్లాహ్ నిశ్చయించినది, ఆయన నిశ్చయము ప్రకారము జరిగినది" అని పలుకు. ఎందుకంటే, "ఒకవేళ అని" అనే పలుకు షైతాను అమలుకు దారితీస్తుంది. *(సహీ ముస్లిం)*

## దీనిలో 6 ప్రకరణములు కలవు

1) వాక్యములు (3:154, 23:168)కు భావము (ఒకవేళ అనే పలుకు వారి గురించి తెలుపబడెను.)

2) కష్టనష్టాలలో ఒకవేళ ఇలా చేస్తే ఇలా అయ్యేదేమో అనుట నిషిద్ధం.

3) ఒకవేళ అని పలకకూడదు అనుటకు కారణము, షైతాన్ అమలుకు దారి తెరుస్తుంది.

4) మంచి పలుకులు పలుకుటకు ప్రేరేపించబడెను.

5) లాభదాయకమైన వాటినే కాంక్షించాలి, అల్లాహ్‌నే సహాయము కోరాలి.

6) చేతకానివాడి వలె కూలబడుట నివారించబడింది.